**పత్రికాప్రకటన** **కాకినాడ, నవంబర్ 4, 2019**

**ఇసుక కొరత తీర్చేందుకు చర్యలు.**

**15 రోజుల్లో ఇసుక సక్రమ పంపిణీ.**

రాష్ట్రంలో వివిధ నదుల్లో వరదలు వచ్చిన మూలంగా ఇసుక పంపిణీకి కొంత ఆటంకం ఏర్పడిందని, ప్రస్తుతం వరదలు తగ్గుతున్నందున ఇసుక సక్రమ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. సోమవారంనాడు కాకినాడ లోని మంత్రి నివాస గృహంలో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక లూటీని అరికట్టేందుకు ఇసుక పంపిణీ పై నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, వరదలు మూలంగా డిమాండ్ కు తగ్గట్టుగా పంపిణీ జరుగడం లేదని, ఈ పరిస్థితి తొందరలో కుదుట పడుతుందని అన్నారు. వై.యస్.ఆర్. రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు పెట్టుబడి నిధిని అందించడం ద్వారా రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇటువంటి సహకారం మరే రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలనా విధానం వినూత్నంగా వుందని, సంక్షేమ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడుతున్నారు. నాలుగు నెలల కాలంలో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని మత్స్యకారులు, ఇతర చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించడం మరియు ఆర్.టి.సి.ని ప్రభుత్వంలో విలీనం చేయడం ఒక చారిత్రిక నిర్ణయమని మంత్రి కన్నబాబు అన్నారు.

( సమాచార శాఖ చే జారీ )